క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నకిరేకల్ : రోడ్డు విస్తరణ పనుల కారణంగా నకిరేకల్ పట్టణంలోని వివిధ కాలనీల్లో మంగళవారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్న మండల ఏఈ శ్రీకాంత్ సోమవారం తెలిపారు. వీటీ కాలనీ, కాటమయ్యబజార్, రహ్మత్‌నగర్, చీమలగడ్డ, మూసీ రోడ్డు, ఆఫీసర్స్‌కాలనీ, శివాజీనగర్, పటేల్ నగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

పంట చేల పరిశీలన



వరి చేను పరిశీలిస్తున్న ఏడీఏ ఎల్లయ్య

చండూరు : గట్టుప్పల మండల కేంద్రం, చండూరు మండలం ఉడతలపల్లి రెవెన్యూ పరిధిలోని వరి, ఇతర పంటలను వ్యవసాయ సహాయ సంచాలకులు ఈ.ఎల్లయ్య మండల వ్యవసాయ అధికారి మల్లేష్‌తో కలిసి సోమవారం పరిశీలించారు. అనంతరం ఏడీఏ ఎల్లయ్య మాట్లాడుతూ ప్రస్తుతం వరి పూత, పొట్ట దశలో ఉందని, రెండవ దఫా నత్రజని, పొటాషియం ఎరువులను వేసుకోవాలని రైతులకు సూచించారు. ఆకు ముడత, పచ్చ దోమ వంటి రసం పీల్చే, కాండం తొలిచే పురుగుల ఉధృతి ఉందని ఇది క్రమంగా పెరిగే ఆస్కారం ఉందన్నారు. దీని నివారణకు కార్బాప్ హైడ్రోక్లోరైడ్ 2 లీటర్ల నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీలేఖ, రైతులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



నగదు అందజేస్తున్న ఎలక్ట్రీషియన్లు

నార్కట్‌పల్లి : విద్యుత్ షాక్ తగిలి గాయాలపాలై ఆస్పత్రిలో చికిత్స పొంది ప్రస్తుతం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న నార్కట్‌పల్లికి చెందిన బత్తిని రవికి నార్కట్‌పల్లి ప్రైవేటు ఎలక్ట్రీషియన్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం రూ.35 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, మండల గౌరవాధ్యక్షుడు బోడ వెంకన్న, బెల్లి దశరథ, మర్రి యాదగిరి, బట్టపోతుల అజయ్‌కుమార్, కొప్పు అంజన్‌కుమార్, నడింపల్లి రమేష్, చందు, శ్రీను, రవి, రఘు, చిరంజీవి, కిరణ్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

కనగల్ : మండల పరిధిలోని ఎం గౌరారం గ్రామానికి చెందిన నాగులవంచ యాదగిరిరావు అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందాడు. ఆయన మృతదేహాన్ని సోమవారం బీఆర్‌ఎస్ పార్టీ నల్లగొండ పట్టణ కౌన్సిలర్ పిల్లి రామరాజు సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. శ్రవణ్, రఘు, చంద్రశేఖర్, గణేశ్, మధు, శ్రీను, సతీష్, రఘుపతి, అర్జున్‌రావు, నాగరాజు, హరికృష్ణ, మండలి పరమేష్, క్రాంతి తదితరులు ఉన్నారు.

'కంటి వెలుగు' ప్రారంభం



శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

కనగల్ : కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కరీం పాష, జెడ్పీటీసీ చిట్ల వెంకటేశంగౌడ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని శేరి లింగోటం గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వంగాల సహదేవ రెడ్డి, వైస్ ఎంపీపీ రామగిరి శ్రీధర్‌రావు, స్థానిక సర్పంచ్ ఆవురేశి క్రాంతిశ్రీనివాస్, ఎంపీటీసీ నామ కౌసల్యనాగేష్, ఉప సర్పంచ్ మేరెడ్డి అరుణ, నర్సింగ్ సైదులు, వార్డు సభ్యులు పాల్వాయి వెంకన్న, ఆవురేశి వాణి, చెరుకుపల్లి మమత, మారుపాక రాజీవ్, పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ

నల్లగొండ రూరల్ : ఆర్టీసీ గ్యారేజీ సిబ్బందికి సోమవారం ఆర్‌ఎం శ్రీదేవి మజ్జిగ పంపిణీ చేశారు. ఎండాకాలం కావడంతో శరీరం డీహైడ్రేషన్ కాకుండా చూసుకోవాలని సిబ్బందికి సూచించారు. ప్రతిరోజు బస్టాండ్‌లో ప్రయాణికులకు రాగి జావను లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అందజేస్తున్నట్లు తెలిపారు. డిప్యూటీ ఆర్‌ఎం శివకుమార్, డీఎం రాంమోహన్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, వెంకటేశం పాల్గొన్నారు.

'మహిళలకు బండి, చిరుమర్తి క్షమాపణ చెప్పాలి'

నకిరేకల్ : మహిళలను కించపరిచేలా వ్యాఖ్యలు చేసి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య.. మహిళలకు క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు దైద రవీందర్ డిమాండ్ చేశారు. నకిరేకల్‌లో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మహిళల ఆత్మగౌరవం దెబ్బతినేలా వ్యాఖ్యలు చేయడాన్ని ఖండించారు.

పన్నుల వసూలుకు ప్రత్యేక టీంలు

- చండూరు మున్సిపాలిటీలో ఆరు టీమ్‌ల ఏర్పాటు
- దాదాపు 30 మందికి రెడ్ నోటీసులు జారీ

చండూరు : చండూరు మున్సిపాలిటీలో ఆస్తి పన్ను వసూళ్లపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ఆర్థిక సంవత్సరం ముగింపు మరో 17 రోజులే మిగిలి ఉండడంతో 100 శాతం లక్ష్యాన్ని చేరుకునేలా అధికారులు వసూళ్లను మరింత ముమ్మరం చేస్తున్నారు. ఇప్పటికే రెవెన్యూ బ్లాక్ వారీగా టీమ్‌లు ఏర్పాటు చేసి.. ఆ టీమ్‌లకు అధికారులు టార్గెట్ విధించారు. ప్రతి నిత్యం టీమ్‌లు ఎంత వసూలు చేశాయి.. లక్ష్యాన్ని ఎంతవరకు చేరుకున్నారో అని అధికారులు పర్యవేక్షణ చేస్తున్నారు. పన్నులు చెల్లించని వ్యాపారులకు, కార్యాలయాలకు సిబ్బంది ఇప్పటికే రెడ్ నోటీసులు అందించారు. రెడ్ నోటీసులు అందుకున్న వారు వెంటనే పన్నులు చెల్లించాల్సి ఉంది. అలా చెల్లించని వారి ఆస్తులు జప్తు చేయడంతోపాటు, వేలం వేసేందుకు 2019 తెలంగాణ మున్సిపల్ యాక్టు ప్రకారం చర్యలకు కసరత్తు చేస్తున్నారు. మున్సిపల్ పరిధిలో వంద మందికి పైగా పన్నులు చెల్లించని వ్యాపారులు ఉన్నారు. ఇందులో 25 నుంచి 30 మందికి రెడ్ నోటీసులు అందించారు.

ఆరు టీంల ఏర్పాటు

చండూరు మున్సిపల్ పరిధిలో 10 వార్డులు ఉన్నాయి. ఆయా వార్డుల్లో ఆస్తి పన్ను వసూలుకు ఆరు టీమ్‌లను అధికారులు ఏర్పాటు చేశారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం వరకు పన్నుల వసూళ్లపై టీంలు ప్రత్యేక దృష్టి సారిస్తున్నాయి. పన్నులపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు వార్డు వారీగా అవగాహన సదస్సులు నిర్వహించేందుకు మున్సిపల్ కమిషనర్ కసరత్తు చేస్తున్నారు. పన్నులు చెల్లిస్తేనే పట్టణం అభివృద్ధి చెందుతుందని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.



చండూరు మున్సిపాలిటీలో ఆస్తి పన్ను వసూలు చేస్తున్న అధికారులు

ఇప్పటివరకు 50 శాతం వసూలు

చండూరు మున్సిపాలిటీలో 2022–23 ఆర్థిక సంవత్సరంలో రూ.66 లక్షల 11 వేల ఆస్తి పన్ను వసూలు చేయాలనే లక్ష్యం ఉంది. ఇప్పటివరకు సిబ్బంది వసూలు చేసింది రూ.33 లక్షల 38 వేలు మాత్రమే. సుమారు 50 శాతమే ఆస్తి పన్ను వసూలు చేశారు. గత ఆర్థిక సంవత్సరంలో (2021–22) 58 శాతమే ఆస్తిపన్ను వసూలు చేయగలిగారు.

అభివృద్ధికి సహకరించాలి



చండూరు మున్సిపల్ పరిధిలో ప్రజలు ఆస్తి పన్ను చెల్లించి అభివృద్ధి సహకరించాలి. పన్నులు చెల్లించకపోతే అభివృద్ధికి ఆటంకం కలుగుతుంది. పట్టణ ప్రజలు, వ్యాపారులు సహకరించాలి. మార్చి 31 తేదీలోగా అందరూ పన్నులు చెల్లించి అధికారులకు సహకరించాలి.

– తోకల చంద్రకళ, మున్సిపల్ చైర్‌పర్సన్

రెడ్ నోటీసులు జారీ చేశాం



పట్టణంలో వ్యాపారులు, ప్రజలు ఈ నెల 31వ తేదీలోగా ఆస్తి పన్నులు చెల్లించాలి. ఆస్తి బకాయి దారులకు ఇప్పటికే 30 మంది వరకు రెడ్ నోటీసులు జారీ చేశాం. ఆస్తి పన్ను బకాయిదారులకు మున్సిపల్ చట్టం మేరకు చర్యలు ఉంటాయి. పన్నులు చెల్లిస్తేనే చండూరు పట్టణం అభివృద్ధి చెందుతుంది.

– ఖాజా మొయిజుద్దీన్, మున్సిపల్ కమిషనర్

ఎన్నికలలోపు అన్ని వీధుల్లో సీసీ రోడ్లు పూర్తి

- నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నల్లగొండ రూరల్ : ఎన్నికలలోపు నర్సింగ్‌భట్ల గ్రామంలోని అన్ని వీధుల్లో సీసీ రోడ్ల నిర్మాణం పూర్తి చేస్తామని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం నల్లగొండ మండలంలోని నర్సింగ్‌భట్ల గ్రామంలో కేంద్ర ప్రభుత్వం ఐసీఏఆర్‌ఎన్‌ఆర్‌సీ ద్వారా ఎస్సీ సబ్‌ప్లాన్ కింద పైలెట్ ప్రాజెక్టుగా పెరటి కోళ్ల పిల్లలను సర్పంచ్ చామకూరి తేజస్విని తిరుమలేష్‌గౌడ్, జిల్లా పశువైద్యాధికారి అంబటి యాదగిరితో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో అన్ని వీధుల్లో సీసీ రోడ్ల నిర్మాణం, గ్రామ పంచాయతీ భవన నిర్మాణం, మదర్ డెయిరీ ద్వారా 50 మందికి రెండు గేదెల చొప్పున ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. తొలి విడతలో సొంత జాగా ఉన్న 30 మందికి రూ.3 లక్షలు కేటాయిస్తానని అన్నారు. ఆసక్తి ఉన్న వారందరికీ తానే రూ.600 చెల్లించి కోడి పిల్లలను ఇప్పిస్తానని చెప్పారు. జిల్లా పశు వైద్యాధికారి అంబటి యాదగిరి మాట్లాడుతూ కేంద్రం పైలెట్ ప్రాజెక్టు కింద పౌష్టికాహార లోపం ఉన్నవారికి, స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్న మహిళలకు 20 రేన్‌బౌ రూస్టర్ వెరైటీ కోడి పిల్లలను, ఫీడింగ్, 20 కేజీల దానా ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దేప వెంకట్‌రెడ్డి, తవిటి కృష్ణ, శంకర్, నగేష్, సైదులు, అధికారులు సుభాషిని, శివకుమార్ పాల్గొన్నారు.



కోడిపిల్లలను అందజేస్తున్న ఎమ్మెల్యే కంచర్ల

పెంచిన వేతనాలు అందజేత

నల్లగొండ టౌన్ : ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో నూతనంగా నియామకమైన శానిటేషన్ సిబ్బందికి ప్రభుత్వం పెంచిన వేతనాలను సోమవారం స్థానిక ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అందజేశారు. అదే విధంగా శానిటేషన్ సిబ్బందికి సాయి సెక్యూరిటీస్ యాజమాని ఎం.వెంకన్న ఉచితంగా సమకూర్చిన యూనిఫాం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజకుమారి, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ లచ్చూ, డాక్టర్ హేమలత, డాక్టర్ నిత్యానంద, అనిత, ప్రశాంత్, నిర్మలాదేవి, జాన్‌శాస్త్రీ, శ్రీనివాస్, ఊట్కూరి వెంకట్‌రెడ్డి, జ్యోతి పాల్గొన్నారు.

రైతు రుణ మాఫీని ఏకకాలంలో అమలు చేయాలి

కేతేపల్లి : సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు రైతులకు లక్ష రూపాయల రుణమాఫీని వడ్డీతో సహా ఏకకాలంలో అమలు చేయాలని బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు గోలి మధుసూదన్‌రెడ్డి డిమాండ్ చేశారు. రైతాంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ కిసాన్‌మోర్చా ఆధ్వర్యంలో సోమవారం కేతేపల్లి తహసీల్దారు కార్యాలయం ఎదుట రైతు దీక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు పూర్తయినా రైతు రుణమాఫీ అమలు చేయకపోవడంతో బ్యాంకుల నుంచి రైతులకు కొత్తగా రుణాలు అందక సాగు పెట్టుబడుల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ధరణి పోర్టల్‌ను వెంటనే రద్దు చేసి రైతుల భూములను రికార్డుల్లో సరిచేయాలని డిమాండ్ చేశారు. వరి ధాన్యానికి కేంద్ర ప్రభుత్వం క్వింటాలకు ఇస్తున్న రూ.2026 లకు అదనంగా రాష్ట్ర ప్రభుత్వం రూ.500 చెల్లించాలన్నారు. వ్యవసాయ రంగానికి కోతలు లేకుండా 24 గంటలు నాణ్యమైన విద్యుత్ అదించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు అయితగోని అనిత, మండల అధ్యక్షుడు రాచకొండ గోపి, నాయకులు తాడోజు నర్సింహాచారి, చెరుకు రోషయ్య, గడ్డం వేణుగోపాల్‌రెడ్డి, ఎ.శేఖర్, సమ్మెట విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



రైతు దీక్షలో పాల్గొన్న గోలి మధుసూదన్‌రెడ్డి

ఎస్సీసెల్ గ్రామశాఖ అధ్యక్షుడి సస్పెన్షన్

శాలిగౌరారం : మండలంలోని వంగమర్తి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ గ్రామశాఖ అధ్యక్షుడు ఐలపాక అశోక్‌ను అధ్యక్ష పదవి నుంచి తొలగించినట్లు పార్టీ ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు పెరుమాండ్ల నరేశ్ సోమవారం తెలిపారు. అశోక్ కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడడంతో మండల నాయకత్వం ఆదేశానుసారం పదవి నుంచి తొలగించినట్లు వెల్లడించారు. ఎవరైనా పార్టీ వ్యతిరేకంగా పనిచేస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

అవినీతి అధికారిపై చర్యలు తీసుకోవాలి



మాట్లాడుతున్న గండిచెర్వు వెంకన్న

నల్లగొండ : అవినీతికి పాల్పడిన బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి పుష్పలతపై చర్యలు తీసుకుని వెంటనే సస్పెండ్ చేసి ఆ డబ్బులను రికవరీ చేయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గండిచెర్వు వెంకన్నగౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం నల్లగొండ పట్టణంలోని బీసీ సంఘం భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 23 హాస్టళ్ల నుంచి రూ.10,7,908 తీసుకుందని విచారణలో హెచ్‌డబ్ల్యూఓలు రాసిచ్చారని తెలిపారు. ఉన్నతాధికారుల స్పందించి బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి పుష్పలతపై తక్షణమే చర్యలు తీ సుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూడిద మల్లికార్జున్, బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పానుగంటి విజయ్, మధు, నకిరేకంటి అజయ్, దండెంపల్లి కిరణ్, కొమ్మగోని శ్రీకాంత్, బొల్లం సతీష్ యాదవ్, సైదులు, మల్లేష్, రమేష్, శ్రీనివాస్, జయరాం, లవకుమార్, మహేష్, శ్రవణ్, మధుయాదవ్, సంపత్, సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా బీఆర్‌ఎస్ పార్టీ

శాలిగౌరారం : కార్యకర్తలకు అండగా ఉంటూ ఆదుకోవడమే బీఆర్‌ఎస్ పార్టీ ప్రధాన ధ్యేయమని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. మండలంలోని రామాంజాపురం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్త మాదు వీరయ్య మృతి చెందడంతో అతడి కుటుంబానికి పార్టీ బీమా పథకం నుంచి మంజూరైన రూ.2 లక్షల చెక్కులను సోమవారం తిరుమలగిరిలో బాధిత కుటుంబీకులకు అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అయితగోని వెంకన్న, రామాంజాపురం, ఊట్కూరు సర్పంచ్‌లు జటంగి శంకర్, వేముల లింగయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శేషరాజుపల్లి వెంకన్న, రామాంజాపురం మాజీ సర్పంచ్ సామ చంద్రారెడ్డి, కంది మహేశ్ తదితరులు పాల్గొన్నారు.



బీమా చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కిశోర్

ఏప్రిల్ 5న 'చలో ఢిల్లీ'

మర్రిగూడ : మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ విధానాలకు నిరసనగా ఏప్రిల్ 5న నిర్వహించే 'చలో ఢిల్లీ' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రైతు సంఘం రాష్ట్ర నాయకుడు బండా శ్రీశైలం పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన ఐక్య మండల సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య, రైతు సంఘం మండల కార్యదర్శి ఉప్పునూతల వెంకటయ్య, రైతు సంఘం నాయకులు మైల సత్తయ్య, గడగోటి వెంకటేష్, నందిపాటి సుగుణమ్మ, పెరుమాండ్ల మంజుల తదితరులు పాల్గొన్నారు.

కవయిత్రి మొల్లమాంబకు నివాళి



నకిరేకల్ : మొల్ల ఫ్లెక్సీకి నివాళులర్పిస్తున్న కుమ్మరి సంఘం నాయకులు



నార్కట్‌పల్లి : పూలమాల వేస్తున్న నాయకులు

నకిరేకల్ : రామాయణాన్ని సంస్కృతం నుంచి తెలుగులోకి అనువదించిన తొలి మహిళా కవయిత్రి మొల్లమాంబ జయంతిని నకిరేకల్ పట్టణంలో కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. మెయిన్ సెంటర్‌లో మొల్ల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుమ్మరి సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి దొమ్మాటి సైదులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్‌పర్సన్ నడికుడి ఉమారాణివెంకటేశ్వర్లు, సాకుంట్ల నర్సింహ, గంగాధరి యోగానందం, మారుపాక నర్సయ్య, సైదులు, వేమవరపు నర్సింహ, వీరస్వామి, ఏరుకొండ వెంకన్న, జానీ, కంభంపాటి సైదులు, జనార్దన్, హేమంత్ రాజు, నాగరాజు పాల్గొన్నారు.

చిట్యాల : తొలి తెలుగు కవయిత్రి మొల్ల జయంతిని చిట్యాలలో భవాని కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొల్ల చిత్రపటానికి చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా వెలిమినేడు గ్రామంలో శాలివాహన సంఘం ఆధ్వర్యంలో మొల్ల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చిట్యాలలో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, కౌన్సిలర్ బెల్లి సత్తయ్య, శిలివేరు మౌనిక శేఖర్, కోనేటి కృష్ణ, నాయకులు జడల చినమల్లయ్య, శాలివాహన సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి తాడూరి చంద్రం, జిల్లా కార్యదర్శి బొడ్డుపల్లి సైదులు, సంఘం పట్టణ అధ్యక్షుడు కంభంపాటి నర్సింహ, అర్రూరి శ్రీనివాస్ పాల్గొన్నారు. వెలిమినేడులో జరిగిన కార్యక్రమంలో సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు అర్రూరి శ్రీశైలం, అర్రూరి నర్సింహ, రమేష్, జంగయ్య పాల్గొన్నారు.



చిట్యాల : మొల్ల చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్

నార్కట్‌పల్లి : తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ జయంతిని స్థానిక కుమ్మర సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. మొల్ల చిత్రపటానికి సంఘం రాష్ట్ర కార్యదర్శి రాధారపు భిక్షపతి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు నిమ్మనగోటి వెంకన్న, ప్రధాన కార్యదర్శి రాధారపు రమేష్, బొడ్డుపల్లి లింగయ్య, రాధారపు యాదగిరి, మాసంపల్లి సైదులు, గోపాల్, భిక్షం, మల్లేషం, శ్రీహరి, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



చిట్యాల : స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు



కనగల్ : రేగట్టె ఉన్నత పాఠశాలలో..

చిట్యాల : పట్టణంలోని కేటీఎస్ స్కూల్‌లో సోమవారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించుకున్నారు. పాఠశాలలోని పలువురు విద్యార్థులు ప్రజాప్రతినిధులుగా, అధికారులుగా, ఉపాధ్యాయులుగా అలరించారు. ఈ సందర్భంగా సీఎం వేశధారి యశ్విత భారీ వాహనాల కాన్వాయ్‌తో పట్టణంలో ర్యాలీ నిర్వహించడం పలువురిని ఆకట్టుకుంది. అంతేకాకుండా రోడ్డుపై పలువురు వీధి వ్యాపారులతో, మున్సిపల్ కార్మికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకుంది. అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, కౌన్సిలర్ పందిరి గీతారమేష్ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కె.శ్రీధర్, ప్రిన్సిపాల్ బి.యాదగిరిగౌడ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కనగల్ : మండల పరిధిలోని రేగట్టె ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు బోధించారు. ప్రతిభ కనబర్చినవారిని ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం నర్సిరెడ్డి, ఉపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నరసింహ, వెంకటేశ్వర్లు, అబ్దుల్‌హమీద్ ఖాన్, వెంకన్న, ఉమా తదితరులు పాల్గొన్నారు.

పోడు భూములకు పాస్ పుస్తకాలు ఇవ్వాలి



దామరచర్ల తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

మిర్యాలగూడ : దామరచర్ల మండల పరిధిలోని సర్వే నంబర్ 148లో అసైన్డ్ ల్యాండ్, పార్ట్–బీ భూములను సర్వే చేయడం జరిగిందని, అదేవిధంగా తాళ్లవీరప్పగూడెం గ్రామంలో సర్వే నంబర్ 95, 98లలో ఫారెస్ట్ భూమిని సైతం సర్వే చేసినందున ఆ భూములను సాగుచేసుకుంటున్న రైతులకు పాస్ పుస్తకాలు అందించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం దామరచర్ల తహసీల్దార్ కార్యాలయంలో ఆయన వినతిపత్రం అందచేసి మాట్లాడారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న పార్ట్–బీ, పోడు భూముల్లో సాగుచేసుకుంటున్న రైతులందరికి ప్రభుత్వం వెంటనే నూతన పాస్‌పుస్తకాలు అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు ధీరావత్ లింగానాయక్, నాయకులు ధనావత్ శాంతి, జమ్ముల కోటయ్య, రాము, రతన్‌సింగ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

స్ఫూర్తి కళాశాలలో వీడ్కోలు వేడుకలు



నృత్యం చేస్తున్న విద్యార్థినులు

నార్కట్‌పల్లి : మండల కేంద్రంలోని స్ఫూర్తి జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులు, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు సోమవారం ఘనంగా వీడ్కోలు పలికారు ఈ సందర్భంగా కళాశాలలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు చేసిన నృత్యాలు పలువురిని అలరించారయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానాధ్యాపకులు సాగి శైలేంద్రకుమార్, కళాశాల వ్యవహర్త ముద్దం నరసింహ, డైరెక్టర్లు దూదిమెట్ల సత్తయ్య, వంగాల శ్రీనివాస్‌రెడ్డి, కొప్పు నాగరాజు, ముద్రబోయిన మల్లేషం, కావటి సత్తయ్య, తరాల శ్రీశైలం. విద్యార్థులు తదితరులు ఉన్నారు.

వంద శాతం పన్నులు వసూలు చేయాలి



మాట్లాడుతున్న పీడీ రామేశ్వర్

చండూరు : చండూరు మున్సిపాలిటీ పరిధిలో వందశాతం ఆస్తి పన్ను వసూలు చేయాలని మెప్మా పీడీ, మున్సిపల్ ప్రత్యేక అధికారి శ్రీపాద రామేశ్వర్ అన్నారు. సోమవారం చండూరు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ సిబ్బందికి, సమభావన సంఘాల సభ్యులకు ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. మార్చి 31 వరకు లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. వార్డుల్లో ప్రజలకు పన్నుల చెల్లింపులపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. పట్టణంలో నూతన సమభావన సంఘాలు ఏర్పాటు చేయాలన్నారు. వీధి వ్యాపారులకు రుణాలు అందించే విషయంలో చొరవ చూపాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఖాజా మొయిజుద్దీన్, మేనేజర్ ప్రభాకర్, జూనియర్ అసిస్టెంట్ అరుణకుమారి, మెప్మా టీఎంసీ ఎస్ సరిత, బిల్ కలెక్టర్లు తదితరులు ఉన్నారు.

పరీక్ష ప్యాడ్లు అందజేత



పరీక్ష ప్యాడ్లతో విద్యార్థులు

మర్రిగూడ : మండలంలోని దామెరభీమనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు సోమవారం నాంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు తమ సొంత ఖర్చులతో పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు బి.దీవంత మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలల్లో ఉచిత పాఠ్య పుస్తకాలు, ఉపకార వేతనాలు, స్టడీ మెటీరియల్, ఎంసెట్, నీట్ తరగతులను నిర్వహిస్తూ విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామని అన్నారు. కళాశాల అధ్యాపకులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమాచార బోర్డు మార్చరూ !

చండూరు : చండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి(సమాచార అధికారి) శ్రీనివాస్ నాలుగైదు నెలల క్రితం బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో రాజు అనే వైద్యాధికారి విధుల్లో చేరారు. కానీ సిబ్బంది మాత్రం సమాచార అధికారి పేరు గోడలపై మార్చలేదు.



చండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పాత డాక్టర్ పేరుతో ఉన్న సమాచార బోర్డు

అంగన్‌వాడీలకు పక్కా భవనాలు నిర్మించాలి



మాట్లాడుతున్న సర్పంచ్ వెంకన్న

మునుగోడు : అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రభుత్వం పక్కా భవనాలు నిర్మించాలని మునుగోడు సర్పంచ్ మిర్యాల వెంకన్న డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన ఆరోగ్య కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల కేంద్రంలో అంగన్‌వాడీ కేంద్రానికి సొంత భవనం లేకపోవడంతో అద్దె భవనంలో కొనసాగిస్తున్నారని అన్నారు. సౌకర్యాలు లేకపోవడంతో అనేకమంది చిన్నారుల తల్లిదండ్రులు తమ పిల్లలను కేంద్రాలకు పంపడం లేదన్నారు. అంగన్‌వాడీ టీచర్లు ధనమ్మ, పారిజాత, ఆశ కార్యకర్తలు మమత, ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు

నల్లగొండ టూటౌన్ : బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలను మంగళవారం నల్లగొండ పట్టణంలోని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. ఎమ్మెల్యే సతీమణి కంచర్ల రమాదేవి కేక్ కట్ చేసి పంచి పెట్టారు. మాలె శరణ్యారెడ్డి, సింగం లక్ష్మి, దుప్ప రూప, మామిడి పద్మ, కత్తుల పద్మ, యాట జయప్రదరెడ్డి, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్, బక్కతట్ల వెంకట్‌యాదవ్, బొమ్ము శంకర్, మారుతి ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.